అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 184. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.06.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

ఖమ్మం/ భద్రాచలం/ కొత్తగూడెం గణేశ్ టెంపుల్, ఏప్రిల్ 5:అమృత్ తెలంగాణ: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. జగ్జీవన్‌రామ్118వ జయంతి వేడుకలను ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. భద్రాద్రి ఐడీవోసీలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించిన ఆయన అకుంఠితదీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారన్నారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ఆశించే మార్పు మన ఇంటినుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబూ జగ్జీవన్‌రామ్ పాటించారని గుర్తుచేశారు. భద్రాచలం ఐటీడీఏలో పీవో రాహుల్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్‌ది అలుపెరగని పోరాటమని అన్నారు.

## పోలీసుల ఎదుట భారీగా మావోయిస్టుల లొంగుబాటు..!

కొత్తగూడెం ప్రగతి మైదాన్ :అమృత్ తెలంగాణ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట మావోయిస్టు పార్టీకి చెందిన 86 మంది సభ్యులు లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలంగాణ మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ చేయుత' కార్యక్రమానికి ఆకర్షితులైన ఎంతోమంది మావోయిస్టులు స్వచ్ఛందంగా వచ్చి లొంగిపోతున్నారని తెలిపారు. హింసాత్మకమైన నక్సలిజాన్ని విడిచిపెట్టి స్వేచ్ఛయుత జీవితాన్ని గడిపేందుకు చత్తీస్‌గఢ్ క్యాడర్‌కు చెందిన 86 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయినట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన వారిలో 85 మంది బీజాపూర్ జిల్లాకు చెందిన వారు కాగా,ఒకరు సుకుమా జిల్లాకు చెందినవారు ఉన్నట్లు చెప్పారు.

# అక్రమార్కులకు ఆసరా..!

ఏప్రిల్ 5, అమృత్ తెలంగాణ: అనుకున్నట్లే జరుగుతుంది సర్కారు అనాలోచిత నిర్ణయం సామాన్యుడికి కష్టాలు తెచ్చి పెడుతున్నది జీవోల రూపంలో ఉన్న నిబంధనలను తోసిరాజని ఓ అనధికారిక కొత్త నిబంధనను జనం మీద రుద్దుతుండటం కొందరు అధికారులకు వరంగా మారింది. సర్కారేదో ఖజానా నింపుకొనేందుకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ఆగమేఘాల మీద హడావుడిగా చేస్తుండటంతో సందట్లో సడేమియాగా కొందరు అధికారులు సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టి పండుగ చేసుకుంటున్నారు. దీంతో ఇప్పుడు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు అధికారుల చుట్టూ తిరిగి 'సమర్పించుకోలేక' ఏదైతే అది కానీ అంటూ చేతులెత్తేస్తున్నారు.

హడావుడిగా తెర మీదకు..

అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరగా పట్టించుకోని ఆ ప్రక్రియను సుమారు నెల రోజుల కిందట హడావుడిగా తెర మీదకు తెచ్చింది. ఎలాగైనా గత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రూఐ.3వేల కోట్లను ఖజానాకు మళ్లించుకోవాలనే లక్ష్యంతో 25 శాతం రిబేటుతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను భుజానికెత్తుకున్నది. అయితే ఈ హడావుడి తతంగంలో భారీ ఎత్తున అక్రమాలకు ఆస్కారం ఉందని 'నమస్తే తెలంగాణ' ముందుగానే స్పష్టం చేసింది. ముఖ్యంగా నీటి వనరుల బఫర్‌జోన్ నిర్ధారణలో దశాబ్దాలుగా జీవో 168 అమలులో ఉంది. కానీ ప్రభుత్వం ఈ హడావుడి తతంగంలో జీవోకు భిన్నంగా నీటి వనరుల చుట్టూ 200 మీటర్లు (సుమారు పావు కిలోమీటర్) దూరంలోని ప్లాట్ల క్రమబద్ధీకరణపై ఆంక్షలు విధించింది.

ఈ పరిధిలోని స్థలాలకు నీటిపారుదల శాఖ నుంచి ఎన్‌వోసీలు తీసుకురావాలనే షరతు విధించింది. వాస్తవానికి పట్టణ ప్రాంతాల్లో ఉండే నదుల వద్దనే బఫర్‌జోన్ అనేది గరిష్ఠంగా 50 మీటర్ల మేర ఉంది. ఇక చెరువులు, కుంటల బఫర్‌జోన్ అనేది దాని కంటే తక్కువగా, ఆయా నీటి వనరుల విస్తీర్ణం ఆధారంగా ఉంటుంది. ఎంత పెద్ద చెరువు అయినా గరిష్ఠంగా బఫర్‌జోన్ అనేది ఎఫ్‌టీఎల్ నుంచి 30 మీటర్లు అంటే సుమారు వంద అడుగులు మాత్రమే ఉంటుంది. కానీ నెల రోజుల కిందట ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియలో చిన్న కుంట అయినాసరే దాని చుట్టూ 200 మీటర్లు అంటే దాదాపు 650 అడుగుల పరిధిలోని ప్లాట్లకు నీటిపారుదల శాఖ ఎన్‌వోసీ కావాలనే షరతు విధించింది.

లక్షల్లో డిమాండు చేస్తున్న ఇంజినీర్లు..

గతంలో చెరువులకు అతి సమీపంలో ఉన్న వాటికి మాత్రమే నీటిపారుదల శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకురావాల్సి ఉండేది. కానీ ఇప్పుడు 200 మీటర్ల పరిధిలోని అన్నింటికీ అని ప్రభుత్వం కొత్త షరతు విధించడం నీటిపారుదల శాఖ ఇంజినీర్లకు కనకవర్షాన్ని కురిపిస్తున్నది. ఈ క్రమంలోనే ఎన్‌వోసీకి లక్షల్లో డిమాండు చేస్తున్నారు.



ఇందులో భాగంగానే రెండు రోజుల కిందట పటాన్‌చెరు డీఈ కార్యాలయంలో లక్ష రూపాయల లంచం తీసుకుంటున్న ఏఈని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఇది బయటికొచ్చిన కేసు ఒకటి మాత్రమే కానీ చాలామంది సామాన్యులు చేసేదిలేక గుట్టుగా సమర్పించుకుంటున్నవారు కొందరు. చాలామంది ఇదెక్కడి నిబంధన బాబోయ్ అంటూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఎల్ఆర్ఎస్ రాయితీకి కూడా దరఖాస్తుదారుల నుంచి స్పందన కరువవడానికి ఇదో కారణంగా కూడా అధికారులు చెబుతున్నారు. కొందరైతే ఎల్ఆర్ఎస్ ఫీజు కంటే ఎన్‌వోసీకి అడుగుతున్న లంచమే ఎక్కువగా ఉంటుందని వాపోతుండటం గమనార్హం.

రూ.211 కోట్ల ఆదాయం

మేడ్చల్, ఏప్రిల్5(నమస్తే తెలంగాణ): అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)ద్వారా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రూ. 211 కోట్ల ఆదాయం లభించింది. జిల్లా వ్యాప్తంగా 25 శాతం రాయితీని 29 వేల మంది సద్వినియోగం చేసుకున్నారు. దీంతో ఫీజుల ద్వారా రూ. 211 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. ఎల్ఆర్ఎస్‌ను క్రమబద్ధీకరణకు 1,65 దరఖాస్తులు చేసుకున్నారు. అయితే దరఖాస్తుల పరిశీలన అనంతరం లక్ష పైచిలుకు దరఖాస్తుదారులకు ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించే అనుమతిని ఇచ్చారు. అయితే 29 వేల మంది దరఖాస్తుదారులు మాత్రం గత నెల 31 వరకు ఫీజులు చెల్లించగా మరో 70 వేల దరఖాస్తుదారులు ఫీజులు చెల్లించాల్సి ఉంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణకు ఈ నెల 30 వరకు ప్రభుత్వం గడువు పెంచడంతో ప్రభుత్వానికి ఎల్ఆర్ఎస్ ద్వారా మరింత ఆదాయం చేకురే అవకాశమున్నది.

# జగ్జీవన్‌రామ్ సేవలు మహోన్నతం



హైదరాబాద్, ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ:: స్వాతంత్ర్య సమర యోధుడిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన దార్శనికుడిగా జగ్జీవన్‌రామ్ సేవలు మహోన్నతమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని కేసీఆర్ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆ మహనీయుడి స్ఫూర్తితో సమసమాజం కోసం కృషి చేయడమే మనమందించే నివాళి అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన వర్ణ, కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేశారని శ్లాఘించారు. స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న జగ్జీవన్‌రామ్.. తదనంతరం స్వయం పాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. వ్యవసాయం, రక్షణ మంత్రిగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. వివక్ష రహిత సమాజం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను గుర్తించిన దేశ ప్రజలు ఆ మహనీయుడి జయంతిని సమతాదివస్‌గా జరుపుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన పోరాటాలు నేటికీ ఆదర్శనీయమని వెల్లడించారు.

# ఇసుక కాంట్రాక్టర్ అత్యుత్సాహం



ఏటూరునాగారం, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: అనుమతి లేకుండా ఇసుక కాంట్రాక్టర్ గోదావరిలో రోడ్డు వేసేందుకు యత్నించగా గ్రామస్తులు అడ్డుకున్న వైనం ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరులో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. చెరుకూరుకు ఇసుక క్వారీ మంజూరవగా సదరు కాంట్రాక్టర్ నిబంధనలను తుంగలో తొక్కాడు. ముల్లకట్ట పంచాయితీ పరిధిలోని రాంపూర్ నుంచి చెరుకూరు గోదావరి ఒడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు శనివారం జేసీబీలు, డోజర్లతో పనులు చేపట్టాడు.

విషయం తెలుసుకున్న రాంపూర్ గ్రామస్తులు ఒడ్డును చెరిపేసి గోదావరిలోకి యంత్రాలను పంపించారు. ఇసుక క్వారీ మంజూరైన విషయం వారికి తెలియదు. ఈ క్రమం లో తమకు తెలియకుండా గోదావరిలో తవ్వకాలు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసి వాహనాలను ఒడ్డుకు చేర్చా రు. కాగా, సాయంత్రం మళ్లీ యంత్రాలను గోదావరిలోకి దింపి సుమారు కిలోమీటర్ మేర రోడ్డు కోసం తవ్వకాలు చేపట్టగా అడ్డుకొని పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి ఇసుక క్వారీ అనుమతిపై ఆరా తీశారు. అయితే ఇక్కడ ఇసుక క్వారీకి ఎలాంటి అనుమతి లేదని ఆయన తేల్చి చెప్పారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందడంతో ఆర్ఐ గోదావరిలో రోడ్డుకోసం తవ్వకాలు చేపట్టిన ప్రదేశానికి వెళ్లి ఆరా తీశారు. ఏకో సెన్సెటివ్ జోన్ పేరుతో మండలంలో ఇసుక క్వారీలు ఏర్పాటు చేసేందుకు అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వడం లేదనే విషయం తెలిసిందే. ప్రభుత్వ అనుమతులు లేకుండా రోడ్డు వేసేందుకు యత్నించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కొత్వాల్‌గూడకే దిక్కు లేదు.. హెచ్‌సీయూలో ఎకో పార్కా?



సిటీబ్యూరో, ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా వివాదాస్పదమైన హెచ్‌సీయూ భూముల్లో సింగపూర్ తరహా ఏకో పార్క్ నిర్మిస్తామంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా మారాయి. 2వేల ఎకరాల్లో ఏకో టూరిజం పార్క్, నైట్ సఫారీ డెవలప్ చేస్తామంటూ చెబుతోంది. కానీ ఎప్పుడో అందుబాటులోకి రావాల్సిన కొత్వాల్ గూడ ఎకో పార్క్ పెండింగ్ పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి పోర్ట్‌పోలియోలో ఉన్న హెచ్ఎండీఏ పెండింగ్ పనులపై ఇప్పటి వరకు ఒక్కసారి సమీక్షించి, వరల్డ్ టూరిజాన్ని ప్రోత్సహించే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పెండింగ్ పనులను మాత్రం పూర్తి చేస్తామని ప్రకటించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్వయంగా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ శాఖ ఆధీనంలో ఉన్న హెచ్ఎండీఏలో 90శాతం పనులు పూర్తయిన కొత్వాల్ గూడ ఎకో పార్క్‌ను ఇప్పటికీ పూర్తి చేయడం లేదు కానీ కొత్తగా వివాదాస్పదమైన హెచ్‌సీయూలోని 2వేల ఎకరాల భూముల్లో ఎకో టూరిజం పార్క్ నిర్మిస్తామని ఊరిస్తోంది. కేవలం పెండింగ్ పనులను పూర్తి చేస్తే నగరవాసులకు వరల్డ్ క్లాస్ టూరిజం పార్క్ అందుబాటులోకి వస్తుందని తెలిసినా ఆ పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టడం లేదు.

125 ఎకరాల విస్తీర్ణంలో..

ఏడాదిన్నర కాలంగా కొత్వాల్‌గూడ ఎకో పార్క్ అభివృద్ధి పనులన్నీ అటకెక్కాయి. దాదాపు 125 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పార్కులో గత ప్రభుత్వం 75 శాతానికి పైగా పనులు చేపట్టింది. దాదాపు 25శాతం పనులు పెండింగ్‌లో ఉండగా ఎన్నికల కారణంగా నిలిచిపోయాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కావస్తున్నా.. ప్రాజెక్టుల పురోగతిపై ప్రభుత్వం కనీసం ఒక్క సమీక్ష కూడా చేయలేదు. ఓపెన్ ఎయిర్ థియేటర్, ఎంట్రెన్స్ ఆర్చ్, ఓపెన్ ప్లాజా, అప్రోచ్ రోడ్డు, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ వంటి సదుపాయాలతో అధునాతన టూరిజం వేదికగా కొత్వాల్ గూడ మార్చేలా 2022లో కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న నిర్లక్ష్యంతో ఎప్పుడో అందుబాటులోకి రావాల్సిన కొత్వాల్‌గూడ ఎకో పార్క్ మోక్షం రావడంలేదు. మహానగర జంట జలాశయాలకు సమీపంలో ఉన్న ఎకో టూరిజం పార్క్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని నగరవాసులు కోరుతున్నారు. కానీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తూ వివాదాస్పదమైన హెచ్‌సీయూ భూముల్లో ఎకో టూరిజం పార్క్‌ను అభివృద్ధి చేస్తామని ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణకు కేంద్రం తీరని అన్యాయం



హైదరాబాద్, ఏప్రిల్ 5.అమృత్ తెలంగాణ:/జహీరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, తాజా బడ్జెట్‌లో నయాపైసా కేటాయించకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే కే మాణిక్‌రావు ఆధ్వర్యంలో ఝరాసంగం, కోహీర్ మండలాలకు చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సీడీసీ మాజీ చైర్మన్ ఉమకాంత్ పాటిల్, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బస్వరాజ్, మాజీ ఎంపీటీసీలు విజేందర్‌రెడ్డి, సంతోష్‌పాటిల్, సీనియర్ నాయకులు భూమయ్య, సుభాశ్‌రావు, లక్ష్మయ్యతోపాటు 20 మందికి పైగా ముఖ్య నాయకులకు హరీశ్‌రావు గులాబీ కండువాలను కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఎలాంటి మేలు చేయడం లేదని ధ్వజమెత్తారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ చిన్నచూపు చూస్తున్నదని, విభజన హామీలను అమలు చేయకుండా చట్టాలను ఉల్లంఘిస్తున్నదని మండిపడ్డారు. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని తుక్కు కింద కేంద్ర ప్రభుత్వం అమ్ముతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సంగారెడ్డి జల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ఎస్డీఎఫ్, టీపీఐడీసీ నిధులను విడుదల చేయకుండా అన్యాయం చేస్తున్నదని చెప్పారు. సంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ అన్యాయం

సంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ శంకుస్థాపన చేసిన బసవేశ్వర, సంగమేశ్వర పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టి జిల్లాకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడిని తెచ్చేందుకు త్వరలోనే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నేత నామ రవికిరణ్ పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర మహిళా ముఠా అరెస్ట్



సైదాబాద్, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: ఆర్టీసీ బస్సుల్లో వృద్ధుల దృష్టి మరల్చి బంగారు ఆభరణాలను తరస్కరించే అంతర్రాష్ట్ర మహిళా ముఠా సభ్యులను మాదన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో చేసిన పలు నేరాలతో వీరికి సంబంధం ఉన్నదని తెలిపిన పోలీసులు వారి వద్ద నుంచి తొమ్మిది తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. మాదన్నపేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన మున్నియండి రమ్య (27), తిరువూరుకు చెందిన భువనేశ్వర్ మీనా (30), ఇలప్పయార్‌కు చెందిన మూతి మారి(30), అంజలి, పార్వతిలు ఒక ముఠాగా ఏర్పడి సరూర్ నగర్, కంచన్‌బాగ్, మాదన్నపేట, బేగంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలకు పాల్పడ్డారు. మీర్ పేట ఆర్ఎన్ నగర్ ద్వారకామాయి కాలనీలో నివసించే సుబ్బ లక్ష్మమ్మ (74) మార్చి 25న ఎస్బీఐ బ్యాంకులో డబ్బులు తీసుకోవడానికి కంచన్ బాగ్‌కు . బ్యాంకులో 10 వేల రూపాయలను తీసుకొని ఇంటికి వెళ్లేందుకు పిసల్‌బండలో బస్ కోసం ఎదురుచూస్తుండగా ఈ మహిళ ముఠా సభ్యులు వృద్ధురాలు వద్దకు వచ్చారు. ఆమెతో మాటలు కలిపి వివరాలన్నీ ఆరా తీసి అప్పుడే వచ్చిన కోఠి వెళ్లే బస్సు ఎక్కించారు. ముఠా సభ్యులు సైతం అదే బస్సు ఎక్కుతున్నట్లు నటించి సుబ్బలక్ష్మమ్మను మాటల్లో దింపి మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు లాక్కొని బస్సు దిగి వెళ్లిపోయారు. మాదన్నపేటలో వృద్ధురాలు బస్సు దిగిన తర్వాత మెడలో బంగారు గొలుసు కనిపించక పోవటంతో మాదన్న పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనతోపాటు మూతులకు గుడ్డలు కట్టుకుని ఎక్కిన మహిళలపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల సాయంతో గాలించి ముగ్గురు నిందుతులను శనివారం అరెస్ట్ చేశారు. 9 తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయలు నగదు స్వాధీనం చేసున్నారు. ముఠాలోని మరో ఇద్దరు మహిళలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# కూతురిపై లైంగిక దాడి..తండ్రికి జీవితఖైదు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ: కూతురిపై ఓ కసాయి తండ్రి లైంగిక దాడికి పాల్పడిన కేసులో జీవితఖైదు శిక్ష విధిస్తూ నాంపల్లిలోని ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి టి.అనిత సంచలన తీర్పు వెల్లడించారు. మైనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాంచన్‌బాగ్ పోలీసు స్టేషన్ విచారణాధికారి వి.ఆనంద్ కేసు నమోదు చేసి వాంగ్మూలాల్ని నమోదు చేశారు. సాక్ష్యాధారాల్ని సేకరించి 2023లో చార్జ్‌షీట్‌ను కోర్టుకు సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్‌రెడ్డి కథనం ప్రకారం మొదటి భార్యకు విడాకులిచ్చిన అనంతరం కూతురుపై శారీరకంగా లైంగిక దాడికి పాల్పడినట్టు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో ఉన్న రెండో, మూడో ముద్దాయిలపై కేసును కొట్టివేస్తూ తీర్పు ప్రకటించారు. కూతురిపై జరిగిన లైంగిక దాడితో బాలిక గర్భం దాల్చినట్టు వైద్య పరీక్షలో తేలిందని, ఫోరెన్సిక్ రిపోర్టులను సైతం కోర్టుకు సమర్పించారు. అదేవిధంగా తన సోదరిపై కూడా లైంగిక దాడికి పాల్పడినట్టు పేర్కొంది. గర్భం దాల్చకుండా గర్భ నిరోధక మాత్రలిచ్చేవాడని, అయినప్పటికీ గర్భం దాల్చినట్టు వైద్య పరీక్షలో బయటపడడంతో అబార్షన్ కూడా చేయించాడని ఫిర్యాదులో వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టిన కోర్టు నిందితుడు నేరం చేసినట్టు రుజువు కావడంతో శిక్షను ఖరారు చేసింది.

# నేడు మద్యం షాపులు బంద్

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 అమృత్ తెలంగాణ: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్‌ల్లో ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం షాపులు బంద్ చేయాలంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో శ్రీరామనవమి శోభయాత్ర ఉన్నందున శాంతిభద్రతలు పరిరక్షించడంలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## నూతన డిఈవోను కలిసి సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నూతన డి ఈ వో ను సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఏనుగు శ్రీనివాస్ రెడ్డి నేడు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వయంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న అంశాన్ని శ్రీకాంత్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల మౌలిక వసతులపై మరింత శ్రద్ధ చూపించాలని కోరారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సినియర్ నాయకులు నవీన్ రెడ్డి,మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డి,అలీం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీ సోమాసి వెంకట్రావ్ గారి సేవలు పార్టీకి ఎంతో విలువైనవి

### ఆయన ఆకస్మిక మరణం అత్యంత బాధాకరం.. - బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : "ఇటీవల గుండె పోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందిన ఇంద్రవెల్లి మాజీ మార్కెట్ చైర్మన్ సోమాసి వెంకట్రావ్ నివాసానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు వెళ్లి ఆయనకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, 'సోమాసి వెంకట్రావ్ గారు మన ప్రాంతానికి ఎంతో సేవ చేసిన వ్యక్తి. ఆయన మృతితో మన ప్రాంతం ఓ మంచి నాయకుడిని కోల్పోయింది' అని అన్నారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సినియర్ నాయకులు మీర్జా యాకుబ్ బేగ్, మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,విశాల్, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సినియర్ నాయకులు నవీన్ రెడ్డి,అలీం,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన ఏనుగు శ్రీనివాస్ రెడ్డిని పిఆర్టియు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు.




ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన ఏనుగు శ్రీనివాస్ రెడ్డిని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బోథ్ మండల పిఆర్టియు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సంఘం బోథ్ మండలాధ్యక్షుడు ఆర్టీవి ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు గంగయ్య , శ్రీనివాస్ గౌడ్ తదితర పిఆర్టియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహనీయులు చూపిన మార్గంలో పయనించాలి..

సారంగాపూర్ ::అమృత్ తెలంగాణ: మహనీయులు చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ,డిసిసిబి డైరెక్టర్ నారాయణరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్ అన్నారు.శనివారం మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా మహాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడారు..రాజ్యాంగంతో పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఎస్టి సెల్ చైర్మన్‌ను పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఎస్టి సెల్ చైర్మన్ ఆనంద్ రావు కలిసి యోగసేమల గురించి తెలుసుకుంటున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు నేడు ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కెబి కాలనీలోని వారి స్వగృహంలో పరామర్శించడం జరిగింది. ప్రమాదానికి గల కారణాలు, చికిత్స జరిగిన తీరును, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసున్నారు. వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డి గారి వెంట మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సినియర్ నాయకులు నవీన్ రెడ్డి,మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డి,అలీం, తదితరులు పాల్గొన్నారు.

## ఆ మహనీయులు చూపిన బాటలో నడవాలి

### బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడేగజేందర్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్. ఇచ్చోడ మండలంలోని ఆడేగామ కె మరియు అడేగమ బి గ్రామాల్లో జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ పాద యాత్ర ను ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కొమ్రం సత్యవతి కోటేష్, ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా బోథ్ నియోజవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడారు. మన దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నటువంటి బిజెపి పార్టీ విధానాలను ఎండ గట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకా ccv give bccha have ucchల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనరు

## సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా స్థాయిలో అధికారికంగా నిర్వహిస్తూ, మహనీయుడి సేవలను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశానికి ఒక దీపస్తంభంలా నిలిచారని, సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. భారత ఉప ప్రధాన మంత్రి గా, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో, నిరంకుశ భేదాభిప్రాయాలను ఎదుర్కొంటూ, విద్య, విజ్ఞానం, విలువలతో ఆయన ఎదిగిన విధానం నేటి యువతకు ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, అంబాజీ, శంకర్, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అనేకమైనటువంటి సేవలు అందించిన మహానుభావుడు బాపు జగ్జీవన్ రామ్: ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్ లోనే అతి చిన్న వయసులోనే దేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి అనేక మైనటువంటి సేవలు అందించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని అదిలాబాద్ పట్టణంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అతి చిన్న వయసులో దేశ రాజకీయాల ప్రబాహితం చేసే సామాజికతనాన్ని వెనుకబడన తనాన్ని దూరం చేయాలని, వివక్ష లేనటువంటి సమాజాన్ని నిర్మించాలని ఆలోచనతో ముందుకు సాగరని గుర్తు చేశారు. ఈ దేశానికి ఒకపక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మరోపక్క బాబు జగ్జీవన్ రామ్ వీరు ఆలోచనలు ఎప్పుడు కూడా ఈ సమాజమంతా వివక్ష లేని సమాజం నిర్మాణం కావాలని గొప్పగా కలలుగన్నారన్నారు. ఈరోజు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ వారి ఆశయాలకు అనుగుణంగా మనమందరం ముందుకు వెళ్లాలన్నారు. జయంతి వర్ధంతి ఉత్సవాలలో అనేక సందర్భాల్లో మాట్లాడే మాటలు మనం ప్రతి ఒక్కరం నిత్య జీవితంలో రోజుకొకసారైనా గుర్తు చేసుకోవాలన్నారు. వారి ఆలోచనలకు విదంగా మనం అందరం ముందుకు వెళ్లాలని సూచించారు.

## రామ్ గారి జీవితం స్ఫూర్తి దాయకం, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవి..

### - తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జగ్జీవన్ రామ్ కు పూలమల్ల వేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ: అట్టడుగు వర్గాల అభ్యున్నతి ,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలు యావత్ భారత జాతి ఎన్నడూ మరిచిపోదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని గుర్తుచేశారు. పరిపాలన నిపుణుడు అయిన ఆయన, జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించరని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తోందన్నారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సినియర్ నాయకులు నవీన్ రెడ్డి, మాజీ ఎన్ఎస్‌యు నాయకులు నరసింహ చారి,మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డి, ఫేరోజ్ ,అలీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## డా,, బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయం లో, స్టాచు, STU భవన్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, శాసన సభ్యులు పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సంఘా నాయకులు,తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి



హాజరైన ప్రజలు



బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : డా,, బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయం లో , స్టాచు, STU భవన్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, శాసన సభ్యులు పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సంఘా నాయకులు,తదితరులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, శాసన సభ్యులు పాయల్ శంకర్ లు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడి నేటితరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ (1908–1986) బీహార్ కు చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు , రాజకీయ నాయకుడు. ఆయన దళిత సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడు , భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు.

ప్రారంభ జీవితం విద్య

జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని అర్రా జిల్లాలోని చాంద్వా గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి శోభి రామ్ ఒక రైతు. జగ్జీవన్ రామ్ ప్రారంభ విద్య ఆయన గ్రామంలోనే జరిగింది, తరువాత ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదివారు. జగ్జీవన్ రామ్ 1928లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు బ్రిటిష్ అధికారులచే జైలు పాలయ్యారు. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, జగ్జీవన్ రామ్ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ సభలో సభ్యుడయ్యారు. తరువాత ఆయన లోక్‌సభ (భారత పార్లమెంటు దిగువ సభ) సభ్యుడిగా పనిచేశారు మరియు కార్మిక, వ్యవసాయం మరియు రక్షణతో సహా వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారు.

పనిచేసిన కీలక పదవులు:

1కార్మిక మంత్రి (1946–1952)
2. వ్యవసాయ మంత్రిలి (1952–1956)
3. రవాణా మరియు సమాచార మంత్రి (1956–1957)
4. రక్షణ మంత్రి (1970–1974, 1977–1979)
5. భారత ఉప ప్రధాన మంత్రి (1979)

వారసత్వం. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం సమానత్వం యొక్క విజేత. దళిత సమాజం , ఇతర అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు. భారతదేశ సార్వభౌమాధికారం , భద్రతకు ఆయన బలమైన న్యాయవాది కూడా.

జగ్జీవన్ రామ్ జూలై 6, 1986న మరణించారు, కానీ ఆయన వారసత్వం భారతీయుల తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది.

ఈ కార్యక్రమంలో rdo వినోద్ కుమార్, sc కార్పోరేషన్ శాఖ అధికారులు సునీత, మనోహర్, సంఘ నాయకులు మల్యాల భాస్కర్, సాయి,మనోజ్, మల్లేష్, అల్లూరి భూమన్న, సాంఘ నాయకులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# కోర్టుల నందు శిక్షలు పడేవిధంగా ప్రతి ఒక్కరు పని చేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

నిందితులకు శిక్షలు విధించబడినప్పుడు సమాజం మంచికై మార్పు సంభవిస్తుంది
ప్రతి ఒక్కరూ కోర్టు నందు పెండింగ్లో ఉన్న నేరస్థుల సమన్స్ ను వారికి అందజేయాలి.
ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు రివార్డులు
కోర్టు నందు దాఖలు చేసే ప్రతి ఒక్క ఫైల్ ను క్షుణ్ణంగా చదివి పరిశీలించాలి.
కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.






అదిలాబాద్ జిల్లా, ఏప్రిల్ 5:-అమృత్ తెలంగాణ: కోర్టుల నందు నేరస్తులకు సరైన సమయంలో సరైన శిక్ష పడే విధంగా ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గల కోర్టు డ్యూటీ అధికారులు మరియు లైసెన్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎఫ్ ఐ ఆర్ నమోదు అయిన సందర్భం నుండి కేసు పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్క అంశాన్ని కోర్టు డ్యూటీ అధికారులు పరిశీలించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా కోర్టుల నందు పెండింగ్లో ఉన్న నేరస్థుల సమస్యను అన్నింటిని తీసుకొని వారికి అందజేయాలని తెలిపారు, ఎవరైనా నేరస్తులు కావాలని కోర్టులను గైర్హాజరైతే వారిపై బేలబుల్ వారెంట్లను మంజూరు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. కోర్టులను పెండింగ్లో ఉన్న అన్ని ఎంబిడబ్ల్యు వారెంట్లను తీసుకొని వాటిని ఎగ్జిక్యూట్ చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్క గ్రీవ్ కేసు నందు సమర్పించేటటువంటి షూరిటీలను పరిశీలించాలని, వారికి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎలాంటి ఫేక్ షూరిటీలను సమర్పించకుండా చూడాలన్నారు. కోర్టులలో ఉన్న ప్రతి ఒక్క కేసు లో నిందితులకు శిక్షలు పడినప్పుడు సమాజం మంచి వైపు మార్పు సంభవిస్తుందని తెలియజేశారు దానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి ఒక చక్కటి క్యాలెండర్ డైరీ ని ఏర్పాటు చేసుకొని అందులో వివరాలను పొందుపరచుకోవాలని సూచించారు. ఎలాంటి ఫైల్ అయినా పోలీస్ స్టేషన్ నుండి స్వీకరించినప్పుడు సంబంధిత పోలీసు అధికారి ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని ఇరువైపులా తీసుకునే విధంగా చూసుకోవాలన్నారు. న్యాయవాదులతో వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు సరైన నగదు బహుమతి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. కోర్టు ప్రాపర్టీలను సక్రమంగా భద్రపరచాలని ఎలాంటి వస్తువునైనా పడగొట్టిన యెడల దాని ప్రభావాన్ని స్వీకరించాలని సూచించారు. కోర్టులలో సాక్షుల వాంగ్మూలం నమోదు సందర్భంలో సరైన విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సిహెచ్ నాగేందర్, సిఐ పండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ఎస్సై బాకీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు గోపి, విజయ్,కోర్టు లైసెన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వస్తిశ్రీ విశ్వ వసునామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ కోలిపూరా వేములవాడ బద్ది పోచమ్మ ఆలయం నిర్వాహకులు తెలుగు కాలసూచికను ముద్రించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ స్వస్తిశ్రీ విశ్వ వసునామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ కోలిపూరా వేములవాడ బద్ది పోచమ్మ ఆలయం నిర్వాహకులు తెలుగు కాలసూచికను ముద్రించారు. మొదటగా శ్రీ గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామీజీ మరియు పంచాంగ కర్త బ్రహ్మశ్రీ చికిలి వెంకటేశ్వర శాస్త్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారికి కర్పూర హారతి నిచ్చారు. అదిలాబాద్ పుర కమిషనర్ సీవీఎన్ రాజు మరియు సామాజికవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ఆలయం యొక్క విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఆలయ నిర్వాహక సభ్యులతో కలిసి తెలుగు క్యాలండర్ ను ఆలయము అభివృద్ధి మరియు ప్రచారంలో భాగంగా ఆవిష్కరించారు. మొదట మఠధిపతి యోగానంద స్వామీజీ భక్తులనుదేశించి మాట్లాడుతూ ఈ తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ అనేది వృద్ధి లోకి రావాలని, మన తెలుగు సనాతన హిందూ ధర్మం ప్రకారము ప్రతి ఇంటిలో ఈ ఉగాది నుండి ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ జరగాలని తెలిపారు. తదనంతరము చికిలి వెంకటేశ్వర శాస్త్రి మీడియాతో మాట్లాడుతూ అతి పురాతనమైన ఈ ఆలయం యొక్క అభివృద్ధి మరియు ప్రచారము అనేది హర్షించదగ్గ విషయము. గ్రామ దేవతారాధన అనునిత్యం కుటుంబాలలో జరగాలని, విశేషించి ఆది, మంగళ,



శుక్రవారాలు అమ్మవారికి ప్రీతిపాత్రమైనవని సూచించారు. వీటితోపాటు హిందూ ధర్మాన్ని వైదిక ధర్మాన్ని కాపాడుతూ ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని భక్తులను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు బోండ్ల నారాయణ, బండారి సంతోష్ , ప్రజ్ఞాభారతి కమిటీ సభ్యుడు రాజేశ్వర్ నెమ్మాని, హిందూ ఉత్సవ సమితి సభ్యుడు రాజు ఎన్నావార్ ఆలయ నిర్వాహకులు గాదరి చంద్రశేఖర్, బోండ్ల వెంకటస్వామి, పోల్పెల్లి మురళి, నారుకృష్ణ సాగర్, గదేవార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# హీరాసుక జెండా తొలగింపుపై చర్చ

## నాగోబా ఆలయ ప్రాంతంలో భారీగా పోలీసుల బందోబస్తు

## ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నుంచి పర్యవేక్షణ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: కేస్లాపూర్ నాగోబా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హీరాసుక జెండాను మార్చి 28న రాత్రి గుర్తు తెలియని దుండగులు తొలగించి దహనం చేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు సగలకు చెందిన ఆదివాసీ గిరిజనులతో కేస్లాపూర్ నాగోబా దర్బార్హాల్లో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ పటేల్ అధ్యక్షతన చర్చ వేదిక నిర్వహించారు. హీరాసుక జెండా ఘటనతోపాటు కులదేవతల ప్రత్యేకతలు, సంప్రదాయ పూజలు, ఆదివాసులకు చెందిన ధర్మ గురువుల చరిత్రపై చర్చ వేదిక నిర్వహించారు. కేస్లాపూర్ నాగోబా ఆలయ ఆవరణలో హీరాసుక జెండాను ఏర్పాటు చేయడం సరికాదని, తిరిగి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించి తీర్మానం చేశారు. కాగా ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్సింగ్ ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్కు చేరుకుని అక్కడి నుంచి నాగోబా దర్బార్హాల్లో జరుగుతున్న ఆదివాసుల చర్చ వేదికను పర్యవేక్షించారు. ఉట్నూర్ సీఐ మొగలి, ఎస్ఐ దుబ్బక సునీల్ ద్వారా సమాచారం తెలుసుకున్నారు.



# ఉచిత విద్యుత్ ఉత్తదే.. వినియోగదారుడి ఆవేదన

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ఉచిత విద్యుత్ హామీ మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. తాము అధికారంలోకి వస్తే గృహ వినియోగ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వినియోగదారులు మొండిచెయ్యి చూపుతున్నది. ఉచిత విద్యుత్ అమలు కోసం ప్రారంభంలో మార్గదర్శకాలను విడుదల చేసి తెల్ల రేషన్కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఫ్రీ కరెంట్ ఇస్తామని ప్రకటించింది. అద్దె ఇండ్లల్లో ఉండేవారికి వర్తిస్తుందని తెలిపింది. మొదట్లో సమస్యలు ఉన్నా కొద్ది నెలలపాటు అమలు చేసింది. కానీ, తీరా ఎండకాలం వచ్చేసరికి 200 యూనిట్లలోపు రీడింగ్ వచ్చిన వినియోగదారులకు కూడా బిల్లు వేస్తున్నది. నల్లగొండ జిల్లాకేంద్రంలోని రాక్ హిల్స్ కాలనీలో అద్దెకు ఉంటున్న మహ్మద్ రఫీకి కొన్ని నెలలుగా ఉచిత విద్యుత్ అందుతున్నది. ఇంతవరకు బాగానే ఉన్నా, మార్చి నెలకు సంబంధించి 30 రోజులకు గానూ 199 యూనిట్ల రీడింగ్ రాగా, విద్యుత్ సిబ్బంది రూ. 1,163 బిల్లు వేసి ఇచ్చారు. ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పింది కదా విద్యుత్ సిబ్బందిని ప్రశ్నిస్తే సరైన సమాధానమే లేదని రఫీ వాపోతున్నాడు.



# సహకార సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి ..

సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రూ.64 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన భవనం,500 మెట్రిక్ టన్నుల గోదాం ను శనివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,డిసిసిబి అధ్యక్షులు అడ్డి బోజారెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా రైతులకు సల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలుతో పాటు ఎరువులు, పురుగుమందులు అందజేయడమే కాక రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాం ఏర్పాటు జరిగింది రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఈనెల 27 న,కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం.. జోగు రామన్న



అమృత్ తెలంగాణ: బీ.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను అట్టహాసంగా జరపనున్నట్లు మాజీ మం త్రి జిల్లా అధ్యక్షులు జోగు రామన్న తెలిపారు.సభ విజయవంతానికి చేపట్టాల్సిన కర్యచారనపై శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో అదిలాబాద్ జైనథ్,బేల, సత్నాల, బోరజ్ తో పాటు రూరల్ మండలాల నాయకులు నేతలతో సమావేశం నిర్వహించారు, brs రజతోత్సవ సభ చరిత్రలో నిలిచే స్థాయిలో ఉంటుందని, అందుకు పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పని పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బహిరంగ సభ , కార్యక్రమానికి కార్యకర్తలు కలిసికట్టుగా తరలిరావాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపు నిచ్చారు

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఎదులాపురం, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ విధానం అమల్లోనే ఉందని.. మనతో విడిపోయిన ఆంధ్రప్రదేశ్లో రద్దయి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ చేశారని ఆదిలాబాద్ జిల్లా ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండ శీను, అగ్గిమల్ల స్వామి అన్నారు. శనివారం హైదరాబాద్లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావును మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆ కుటుంబంలో ఒకరికీ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ విషయంపై హరీశ్రావు సానుకూలంగా స్పందిస్తూ.. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఆయనను కలిసిన వారిలో జేఏసీ వరింగ్ ప్రెసిడెంట్ పుల్లూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామగిరి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల నరేశ్, కోశాధికారి దువాస గోపాల్, సతీశ్, సంఘర్ష్ రెడ్డి ఉన్నారు.

# ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకెళ్లాలి.. జోగు రామన్న

ఎదులాపురం, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒకరి ఆలోచనలో మార్పు రావాలని, ఆయన ఆశయ సిద్ధాంతాలు ప్రేరణగా తీసుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్రామ్ చౌక్లో జగ్జీవన్రావ్ 118వ జయంతిని నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు అజయ్, నారాయణ, మెట్టు ప్రహ్లాద్, వేణుగోపాల్ యాదవ్, బట్టు సతీశ్,



భోజన్న, మద్దుల ఉషన్న, గంగన్న, సంతోష్రెడ్డి, ముకెర ప్రభాకర్ పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత.. ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఏప్రిల్ 5 :అమృత్ తెలంగాణ: స్వాతంత్ర్యం, సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూ జగ్జీవన్రామ్ అని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కొనియాడారు. శనివారం మండల కేంద్రంలో ఆయన జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్రెడ్డి, మాజీ సర్పంచ్లు జాదవ్ రమేశ్, సవాయిరాం,నాయకులు అంబేకర్



పండరి, గులాబ్సింగ్, రుక్మణ్సింగ్,ప్రతాప్సింగ్, లింబాజీ, రాథోడ్ సురేందర్, కమలాకర్,శేఖర్,రాథోడ్ రాజశేఖర్, లవకుమార్రెడ్డి, మధన్సింగ్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం..

జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని జన్నారం మండలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం జన్నారం మండలం తపాలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. అనంతరం ఆ గ్రామంలో చౌక ధరల దుకాణంలో ఏర్పాటు చేసిన పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. త్వరలో ఆరు గ్యారెంటీ స్కీములను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి గ్రామంలో అర్హుల లిస్టును తయారు చేస్తున్నామన్నారు. అర్హులకు పెన్షన్లు కూడా ఇస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బాసటగా నిలవాలన్నారు కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, బండారి స్వామి, మామిడి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సత్యం, మామిడిపల్లి ఇందయ్య రమేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయాలన్న సోయి

# ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయం : కేసీఆర్



అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు.

ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. వ్యవసాయంతో పాటు సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టుగొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టుదలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు కష్టాల నుంచి గట్టెక్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటులోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు.

7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటులోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

## గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్...





నకిరేకల్ అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 5 జిబిఆర్ హాస్పిటల్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వైద్య బృందం పాల్గొని ఈ కార్యక్రమంలో వైద్య సేవలు అందించారు. గుండ్లపల్లి గ్రామానికి చెందిన 700 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం మందులు పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించినందుకు గ్రామస్తులు జిబిఆర్ హాస్పిటల్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ భాష, ఎంపీటీసీ కాసిం, ఎంపీటీసీ అబ్దుల్, సర్పంచ్ కొత్తపల్లి ప్రసాద్, పాశం పాపిరెడ్డి, నగరగంటి కరిముల్లా, గుత్తికొండ నన్నేసా, తమ్మి రామకృష్ణారెడ్డి, పాశం ముత్యాల రెడ్డి, పమ్మీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటించాలి....



పొన్నూరు అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 5 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి (ఏప్రిల్ 11) నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) వరకు దళిత పీడిత కులాల ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటించాలని,ఆ మహనీయుల జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిస్తూ కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పొన్నూరు పట్టణంలోని మానవ హక్కుల వేదిక ఆఫీసు లో కరపత్రాలను కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ లను కులచట్రంలో బిగించి ఉంచిన అగ్రకుల పాలకులు బిసి, దళిత నాయకులతో జయంతి కమిటీలు వేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుతూ ఆయా కులాల ప్రజలను మురిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేసమయంలో తమ జీవిత కాలమంతా అగ్రకుల మనువాదానికి, వారి దోపిడీ పీడనలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవ కారులైన పూలే, అంబేద్కర్ త్యాగాలను, సమసమాజం కోసం వారు చేసిన కృషిని కనుమరుగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను జరిపే హక్కు అగ్రకుల పాలకులకు లేదన్నారు. ఇంటికొక్క రూపాయి వేసుకొని మన ప్రియతమ నాయకుల జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కె ఎన్ పి ఎస్ సభ్యులు తోడేటి శ్రీనివాస్,మన్నెం కిషోర్, కళాకారులు గంటా రాజేంద్ర, కొప్పుల విజయ్ కుమార్, న్యాయవాది బేతాళ ప్రకాష్,అజయ్ తదితరులు ఉన్నారు.

## విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్

శ్రీకాకుళం.అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 5విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ సాధ్యమవుతుందని, అందువల్ల తల్లిదండ్రులు పిల్లలను తప్పక చదివించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సూచించారు. జిల్లా కేంద్రంలో భారత్, స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం ప్రాంగణంలోశనివారం పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్తంగా వికలాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడితో కలిసి శనివారం పంపిణీ చేశారు.

## అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?




ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు .2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

## అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి



విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహారాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

## శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!



కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com